# దానశీలత

* పసుపులేటి కోటేశ్వరరావు *

క్రిక్కిరిసిపోతున్న బస్సుప్రయాణీకుల కోలాహలంమధ్య యెక్కడనుంచో హృదయవిదారకధ్వనితో గాలిలో తేలుకుంటూ వచ్చి మానవత్వాన్ని దూసుకుపోతున్నాయి యీ మాటలు.

'బాబూ! మూడుదినాలనుండీ కూడు లేదు. కడుపు మాడిపోతుంది. ఎంతో ఖర్చుచేస్తుంటారు ఒక్కకానీ—'

మోయలేని ఎముకలభారాన్ని చిన్న చిన్న కర్రమీదికి ఆసరాతీస్తూ శరీరాన్ని బస్సులమధ్య త్రిప్పుతున్నాడు అతను. లోకంలో ఆవరించిపోయిన యావత్ దీనత్వమూ, బాధా, ఆకలీ అన్నీ యేకమై కరడుగట్టుకుని అతని కంటిచూపుల్లో దాక్కున్నాయి. రక్తం గడ్డకట్టుకుపోయే చలిలో గజగజలాడుతూ వంటినిండా బట్టకు కఱవై మొఱపెడుతున్నాడు.

కిల్లీసంయోగంతో నోటిని రుధిరఛాయలుచేస్తూ, విలాసంగా సిగరెట్టు ఊదుతోన్న సిల్కులాల్చీ ఆసామిని సమీపించాడు.

'బాబూ'

'ఆఁ ఏం—' కఱవొచ్చాడు.

'మూడు దినాలనుంచీ కూడు లేదు. ఒక్కకానీ...'

'ఇక్కడ కుప్పలు పోసుకుని కూర్చున్నాం. దొంగవెధవలు పగలంతా కూటిసాకులున్నా, రాత్రంతా రంధ్రాన్వేషణం కానీ యివ్వాలట కానీ—వీడి బాబుగాడి సొమ్ము'

'బాబూ...'

'పోతావా—పోలీసుల్ని పిలవాలా'

కన్నీటిబొట్లు ఒక్కొక్కటిగా కొలకుల్లోంచిజారి యెండి చీలిపోయిన చెక్కిలి గుంటల్లో యింకిపోతున్నాయి.

తిన్నతిన్నగా దేకుతూ ఇంకోబస్సును సమీపించాడు. ఆశలుచావని హృదయపాశంతో.

'బాబూ...ప్రాణాలు పోతున్నాయి. మీబిడ్డడివంటివాణ్ణి ఒక్కకానీ దయచేయించండి.'

'చిల్లరలేదు—' కళ్ళజోడు సందుల్లోంచి పత్రిక చదువుతూ తలయెత్తకుండానే ఠీవిగాఅని వూరుకున్నాడు ఆయన.

'బాబూ! నాదగ్గరవుంది' యెండిపోయిన అతని కంఠస్వరంలో ఆశాలత చిగిర్చిన సూచనలు గోచరించాయి.

ఛటీన తలత్రిప్పాడు మండిపడుతూ—

'వందరూపాయలకాయితానికివుందా?'

గతుక్కుమన్నది యెముకల పొదలోంచి అరిచే ఆకలిజీవుని ఆశాపాశం.

ఇక వొక్కక్షణం అక్కడ నిలువకుండా 'లేదుబాబూ మూడుకానులే వున్నాయి' అని గొణుక్కుంటూ సాగిపోయాడు మరో బస్సును వెదుకుతూ.

మరోబస్సు—

మరోటి—

ఇంకోటి—

చాలాబస్సులు వచ్చాయి. చాలా వెళ్ళాయి. బస్సుబస్సుకీ ఓపికలేని కజ్జుని యీడ్చాడు. మధ్యాహ్నం బాగాప్రొద్దెక్కే వరకూయీడ్చాడు. ఎండమాడిపోతోంది!

కాని అప్పుడుగూడా అతనిచేతిలో యింకా మూడుకానులే మిగిలినాయి. చెయ్యివిప్పి ఒక్కమారు చూచుకున్నాడు.

పాతాళంలో నిలయం ఏర్పరచుకున్న అతనికళ్లు ఎంతోకష్టంమీద ఒక్క కన్నీటి బొట్టును మాత్రమే రాల్చగలిగాయి. ఇంకా రాల్చగలగేదేమోగాని రక్తంతో తడి అయిపోయింది!

దహిస్తోన్న కడుపుని చేత్తోపట్టుకుని సాగిపోతున్నాడు అనడిఎండలో. ఎక్కడికో, ఎక్కడికో అతనికే తెలీదు. ఎందుకో అంతకంటె తెలీదు. చాలాదూరంనడిచి పోతున్నాడు, దారిలో 'బెంగాల్ కఱువు బాధితుల సంఘాలు' చాలా దాటిపోయాయి. ఏఒక్క దాంట్లోనూ అతని కడుపుని చల్లార్చే పట్టెడు కబళం లభించలేదు.

పోతున్నాడు-యింకా పోతున్నాడు. స్పృహతప్పి పడిపోయేవరకూ పోతూనే వున్నాడు.

కానీ—

ఇప్పుడతను యికపోవటంలేదు. పోవటంలేదు. పోవటానికి శక్తిలేదు. చూడటంగూడలేదు. చూడటానికి చూపులేదు. అసలు నిలబడలేదు. నిలబడేందుకు ప్రాణంలేదు.

అక్కడే, ఆరావిచెట్టుక్రిందే పట్టెడు కూటికి మొహంవాచి వేడి సూర్యకిరణాల మధ్య తన ప్రాణవాయువుల్ని భస్మం చేశాడు.

అతను యిప్పుడు యికలేదు. ఇక బస్సులమధ్యకి తన యెముకల శరీరాన్ని

ఆయుర్వేద వైద్యనిలయం - వారి

"లూకోరియాక్యూర్"

అద్భుత కుసుమరోగనివారిణి.

స్త్రీలకు తరుచు సంభవించు శ్వేతరక్త ప్రదరరోగములకు, బహిష్టు నొప్పులకు దివ్యౌషధమని 10 సం॥ అనుభవముచే చెప్పగలుగుచున్నాము. ఇంకను దీనిని సేవించుటవలన ఇతర గర్భాశయ వ్యాధులను కూడ నిర్మూలించి వంధ్యత్వమును తొలగించును. అనేకమంది దీర్ఘరోగులకు వాడి గుణము కనుగొనబడిన ఆయుర్వేద ఔషధము.

90 మాత్రల ప్యాకెట్లు—వెల రు. 2-8-0.

ప్యాకింగు పోస్టేజి అదనము.

ఆయుర్వేద వైద్యనిలయం

రామానాయుడుపేట, మచిలీపట్నం.

అన్ని మందుల షాపులలోనూ దొరకును.

యీడ్చుకొంటూవచ్చి 'బాబూ ఒక్క కాని' అని చెయ్యిచాపడు. ఇక అతని శుష్కవాక్యాలు వున్నయానత్ ఆ స్త్రీ మూడకాన్లనూ భద్రంగా గుప్పిలుపట్టలేవు.

ప్రొద్దుకుంకేసరికల్లా అతని మృత దేహంచుట్టూ చాలామంది పోగయ్యారు. వచ్చినవాళ్ళంతా 'అయ్యోపాపం! దిక్కుమాలినచావు చచ్చారు' అన్నాడు. మరీ దయార్ద్రహృదయులైతే బహుశ చాటుగా కన్నీళ్ళుగూడా తుడుచుకుని వుండవచ్చు.

తలాపావలా, తలారూపాయి తోచిన రీతిగా శవంమీద విసరివేశారు. కిల్లీసమిలే ఆసామీలూ, పేపర్లుచదివే చతుర్వేతులు గూడా శవానికి చాలాదానం చేశారు.

ఆకలితో అల్లాడి దిక్కులేకుండా దేహం చాలించిన అతని కళేబరానికి దానాలధనంతో బ్రహ్మాండంగా దహన సంస్కారాలు జరిగినాయి.

ఇంకా మిగిలిపోయిన కొంత ధనంతో రాత్రికి బీదసాదలకు అతని పేరుమీదగా అన్నదానంకూడా చేశేరట.

ఎంత విచిత్రం!

బ్రతికివుండగా పూటకూటికి అలమటించిపోయి ఆకలిపేగులతో అంతరించి పోయిన అతని జీవితం శవరూపంలో బీదలకి అన్నదానం చేసింది. ఓహో లోకం!

---

## కేసరి విద్యాలయానికి కేసరిగారి విరాళం

**19-4-47** శనివారంనాడు సాయంకాలం కేసరి విద్యాలయ వార్షికోత్సవం పాఠశాలా భవనంలో జరుపబడింది. సమావేశంలో డాక్టర్ కేసరిగారు స్త్రీల విద్యాభివృద్ధికై లక్షరూపాయల విరాళాన్ని ప్రకటించారు.

ఈ ఉత్సవానికి సర్ కొంతి వెంకటరామమూర్తి పంతులుగారు అధ్యక్షత వహించారు. హైస్కూలు కార్యదర్శి శ్రీ ఎం. శేషాచలపతిగారు సభికులకు స్వాగత మిచ్చారు. తెలుగు విద్యాభివృద్ధికి డాక్టర్ కేసరిగారు చేసిన అమోఘసేవను అభినందనాల్ని తెలుపుతూ శ్రీపాద సత్యనారాయణ గారుపన్యసించారు.

పిల్లలకు బహుమతులు పంచిన తరువాత, హెడ్మాష్టరు ఎస్. రాజగోపాలరావుగారి అభినందనలతోను, విద్యార్థుల నృత్యనాటక ప్రదర్శనలతోను శుభ మంగళప్రదంగా సమాప్తమయింది.


### మహాభల్లాతకి లేహ్యము

సమస్త కుష్టములను సమూలముగా నాశనమొనరించు దివ్యౌషధము.

పొడలు, కొరకములు, మేహరోగములు, గ్రంధులు మొదలగునవి 10 మోతాదులలో నివారణమగును.

| | |
|---|---|
| 40 దినములకు సరిపోవు మందు | రూ. 8-0-0 |
| అనుపాన కషాయము | రూ. 4-0-0 |

### మోచాకంద రసాయనము

మలబద్ధకము, ఆసనమునందు దురద, బైటకు వెళ్లినపుడు రక్తముపడుట, మొలకలు మొదలగు సర్వవిధముల మూలములను కుదుర్చును.

20 తు॥ డబ్బా రూ. 3-0-0.

ఆర్య వైద్య మందిరం,
(డా॥ డి. నరసింహాచార్యులు)
ఈగవారిపాలెం (P. O. చెంగల్పట్టుజిల్లా.